క్లుప్తంగా

పశువ్యాధులపై జాగ్రత్తగా ఉండాలి

వెంకటగిరి రూరల్ : పశువులకు వచ్చే వ్యాధులపై జాగ్రత్తగా ఉండాలని ఎస్వీ వెటర్నరీ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ సురేష్‌బాబు తెలిపారు. వికసిత కృషి సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా బుధవారం కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ బి.విజయశ్రీ ఆధ్వర్యంలో నీలాపురంలో, నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో ధర్మాపురం, గుండ్లసముద్రం గ్రామాల్లో వేర్వేరుగా రైతులకు వ్యవసాయం, పశుపోషణపై అవగాహన కల్పించారు. రైతులు ఖరీఫ్ సీజన్‌లో తీసుకోవాల్సిన మెళకువలను వివరించారు. అనంతరం పశువుల్లో వచ్చే వ్యాధులు, నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్తలు శ్రీనివాసులురెడ్డి, ఐఐఆర్ఆర్ శాస్త్రవేత్తలు అనంత, బండెప్ప, మంగళదీప్ పాల్గొన్నారు.

కానిస్టేబుల్‌కు సీమంతం



కానిస్టేబుల్‌కు సారె అందజేస్తున్న ఎస్‌ఐ, సిబ్బంది

తడ: ప్రసూతి సెలవుపై వెళుతున్న మహిళా కానిస్టేబుల్‌కు బుధవారం తడ పోలీస్ స్టేషన్ సిబ్బంది సీమంతం చేశారు. తడ పోలీస్ స్టేషన్‌లో కానిస్టేబుల్ ప్రమీల మూడేళ్లుగా విధులు నిర్వహిస్తున్నారు. ప్రస్తుతం ఆమె గర్భం ధరించడంతో ప్రసూతి సెలవు మంజూరైంది. ఈ క్రమంలో ఆమెను తోటి కానిస్టేబుళ్లు ఎస్‌ఐ కొండపనాయుడు ఆధ్వర్యంలో సీమంతం చేయాలని నిర్ణయించారు. సొంత ఖర్చులతో పండ్లు, చీర, సారె ఇచ్చి ఆమెను సాదరంగా పంపించారు. తన సహచరులు సీమంతం చేసి తోబుట్టువులు లేని కొరత తీర్చారని కానిస్టేబుల్ ప్రమీల ఆనందం వ్యక్తం చేశారు.

ఇసుక తవ్వకాలను అడ్డుకున్న గ్రామస్తులు



పెళ్లకూరు: మండలంలోని కలవకూరు వద్ద స్వర్ణముఖినదిలో ఇసుక తవ్వకాలను బుధవారం గ్రామస్తులు అడ్డుకున్నారు. దిగువ కలవకూరు వద్ద స్వర్ణముఖినదిలో ఇసుక తవ్వకాల కోసం ప్రభుత్వం అనుమతులు మంజూరు చేసింది. యంత్రాలతో ఇసుక తవ్వకాల వల్ల వ్యవసాయ బోర్లు దెబ్బతింటాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేసి ఇసుక తవ్వకాలకు ఇచ్చిన అనుమతులను రద్దు చేయాలని రైతులు కోరారు.

వీధి ఆక్రమణపై ఫిర్యాదు



వీధిని ఆక్రమించి కట్టిన పట్టలు

పెళ్లకూరు: వీధికి అడ్డంగా కొందరు కర్రలు నాటి పట్టలు కట్టేశారని మోదుగులపాళెం గ్రామానికి చెందిన విన్నమాల ధనయ్య, అక్కుర్తి చిన్నవీర్రాఘవులు వాపోయారు. వారు బుధవారం తహసీల్దార్ ద్వారకానాథరెడ్డికి వినతి పత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ గ్రామంలో ఎన్నో ఏళ్లుగా ఉన్న వీధిని దౌర్జన్యంగా ఆక్రమించుకున్నారని తెలిపారు. గ్రామంలో పరిశీలించి చర్యలు తీసుకుంటామని తహసీల్దార్ తెలిపారు.

ఆర్టీసీ డిపో పరిశీలన

వెంకటగిరి రూరల్ : వెంకటగిరి పట్టణంలోని ఆర్టీసీ డిపో, బస్టాండ్‌ను బుధవారం రీజనల్ చైర్మన్ సన్నపురెడ్డి సురేష్‌రెడ్డి పరిశీలించారు. గ్యారేజీని పరిశీలించి సిబ్బంది సమస్యలు తెలుసుకున్నారు. ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ డిపో, బస్టాండ్‌ను శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. బస్టాండ్‌లో మొక్కలు నాటాలని సూచించారు. సిబ్బంది సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మూతపడిన డక్కిలి బస్టాండ్‌ను, వినియోగంలో లేని బాలాయపల్లి బస్టాండ్‌ను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకువస్తామన్నారు.

ముదురుతున్న కులం సర్టిఫికెట్ వివాదం

కలువాయి(సైదాపురం) : కలువాయి మండలంలో కులం సర్టిఫికెట్ మంజూరులో నెలకొన్న వివాదం ముదురుతోంది. ఇటీవల స్థలం విషయమై రెండు వర్గాల మధ్య జరిగిన గొడవలో ఇరువురిపై పోలీసు స్టేషన్‌లో కేసులు నమోదయ్యాయి. రెండు వర్గాలకు చెందిన వారు కుల ధ్రువీకరణ పత్రం కోసం దరఖాస్తు చేసుకోగా రెవెన్యూ అధికారులు జాప్యం చేశారు. ఒక వర్గం వారు నెల్లూరు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దీంతో అధికారులు ఆ వర్గం వారికి కుల ధ్రువీకరణ పత్రం మంజూరు చేశారు. మరో వర్గానికి చెందిన వారు బుధవారం టీడీపీ నేతలతో కలిసి రెవెన్యూ కార్యాలయం వద్దకు చేరుకున్నారు. తమకు ఎందుకు సర్టిఫికెట్ మంజూరు చేయలేదో తెలపాలని తహసీల్దార్ శ్యామ్ సుందర్‌ను నిలదీశారు.

కండలేరులో 39.668 టీఎంసీల నీరు

రాపూరు : కండలేరు జలాశయంలో బుధవారం నాటికి 39.668 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు ఇన్‌చార్జి ఈఈ రామచంద్రమూర్తి తెలిపారు. కండలేరు నుంచి సత్యసాయి గంగ కాలువకు 1,875, పిన్నేరు కాలువకు 10, లోలెవల్ కాలువకు 60, హైలెవల్ కాలువకు 50, మొదటి బ్రాంచ్ కాలువకు 85 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

వెన్నుపోటు చంద్రబాబు నైజం

మాట్లాడుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



సీఐ బాబితో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య



అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న మేరిగ మురళీధర్



వినతి పత్రం చూపుతున్న నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి



తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం ఏడాదిలో ఒక్క పథకమూ అమలుచేయకుండా ప్రజలకు వెన్నుపోటు పొడిచింది. అన్ని రంగాల్లోనూ వైఫల్యం చెందింది. రెడ్‌బుక్ రాజ్యాంగాన్ని అమలుచేస్తూ ప్రశ్నిస్తున్న వారిపై తప్పుడు కేసులు బనాయిస్తోంది. కూటమి నేతలు బీసీ, ఎస్సీ, ఎస్టీలపై దాడులు చేస్తున్నారు. ఈ క్రమంలో వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో రాపూరు, గూడూరు, నాయుడుపేటలో చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టారు.

- ఏడాదిలో ప్రభుత్వం ఘోర వైఫల్యం
- అన్ని రంగాల్లోనూ వెనుకబాటు
- వ్యవస్థలన్నీ నిర్వీర్యం
- నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ, మాజీ ఎమ్మెల్యే కిలివేటి ధ్వజం
- వెన్నుపోటు దినానికి ప్రజల బ్రహ్మరథం



రాపూరులో ర్యాలీ చేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు



ర్యాలీగా నాయుడుపేటలోని అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకున్న వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు

రాపూరు/చిల్లకూరు/నాయుడుపేట టౌన్/సూళ్లూరుపేట : రాపూరులో బుధవారం వైఎస్సార్ సీపీ వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి నేతృత్వంలో ఆ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాపకన్ను మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించారు. పడమర వీధిలో ఉన్న సిద్ధలయ్య ఆలయం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అక్కడ వీఆర్వో మహేంద్రకు వినతి పత్రంను అందజేశారు. అదేవిధంగా గూడూరులో వైఎస్సార్ సీపీ నియోజకవర్గ సమన్వయకర్త, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్ ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమం నిర్వహించారు. పట్టణంలోని టవర్ క్లాక్ సెంటర్ నుంచి సబ్ కలెక్టర్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అక్కడ సబ్ కలెక్టర్ కార్యాలయ అధికారులకు వినతి పత్రం అందజేశారు. అలాగే నాయుడుపేటలో సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో వెన్నుపోటు దినం కార్యక్రమాన్ని నిర్వహించారు. పాతబస్టాండ్ వద్దనున్న బీఆర్ అంబేడ్కర్ విగ్రహం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ చేపట్టారు. అక్కడ తహసీల్దార్ మాగర్ల రాజేంద్రకు వినతి పత్రం అందజేశారు.

వెన్నుపోటు వీరుడు చంద్రబాబు

నేదురుమల్లి రామ్‌కుమార్‌రెడ్డి, ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ ఏడాది పాలన ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. చంద్రబాబునాయుడు1995లో ఎన్టీఆర్‌కు ఒక్కరికే వెన్నుపోటు పొడిచారని, ఇప్పుడు రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలకు వెన్నుపోటు పొడిచారని దుయ్యబట్టారు. ఆయన బతుకంతా వెన్నుపోట్లు పొడవడమేనని ఆరోపించారు. అందుకే ఆయనను ప్రజలు వెన్నుపోటు వీరుడ ని పిలుస్తున్నారని తెలిపారు. వైఎస్ జగన్ ఏర్పాటు చేసిన 17 మెడికల్ కళాశాలలు, పోర్టులను ప్రైవేట్‌కు ఇచ్చేందుకు కుట్ర పన్నుతున్నా రని ఆరోపించారు. అన్ని వ్యవస్థలను నిర్వీర్యం చేశారని, ఆర్థిక పరిస్థితి దారుణంగా తయారైందన్నారు.

పేద పిల్లల ఉన్నత చదువులకు ఊతమేదీ

పేద పిల్లలు ఉన్నత చదువులు చదివేందుకు దివంగత ముఖ్యమంత్రి వైఎస్సార్ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తీసుకువచ్చారని గుర్తు చేశారు. వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ఆ పథకాన్ని మరింత మెరుగుపరిచి నేరుగా తల్లుల ఖాతాలో నగదు జమ చేశారని తెలిపారు. చంద్రబాబునాయుడు ఫీజు రీయింబర్స్‌మెంటు పథకాన్ని తుంగలో తొక్కి పేద పిల్లలు ఉన్నత చదువులు చదవకుండా అడ్డుకుంటున్నారని దుయ్యబట్టారు. గత ఏడాది అకాడమిక్ ఇయర్ పూర్తయినా ఒక్క రూపాయీ ఇవ్వలేదన్నారు.

యథేచ్ఛగా సహజ వనరుల దోపిడీ

సంపద సృష్టిస్తామని చెప్పిన చంద్రబాబునాయుడు తమ కార్యకర్తలు, నాయకులకు సహజ వనరులను దోచి పెడుతున్నారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి రాష్ట్రంలో ఇసుక, గ్రావెల్, మైనింగ్ మాఫియాలు రాజ్యమేలుతున్నాయన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని ఫ్రీహోల్డ్ పేరుతో రిజిస్ట్రేషన్ చేసుకుంటున్నారని ఆరోపించారు. వారికి అధికారులు సహకరిస్తున్నారని విమర్శించారు.

పింఛన్లలో కోత

గత ప్రభుత్వం 66.34 లక్షల పింఛన్లు ఇచ్చేదని తెలిపారు. తాను అధికారంలోకి వస్తే రూ.6 వేల ఇస్తానని చెప్పిన చంద్రబాబునాయుడు వివిధ కారణాలతో సుమారు 5 లక్షల మంది పింఛన్లు తొలగించారని తగ్గించారని ఆరోపించారు. కొత్త పింఛన్లు ఇవ్వలేదన్నారు. వివిధ దీర్ఘకాలిక రోగులు, దివ్యాంగులను ఏడిపిస్తున్నారని దుయ్యబట్టారు. ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని, తీగిన సమయంలో బుద్ధి చెబుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో వెంకటగిరి మున్సిపల్ చైర్‌పర్సన్ నక్కా భానుప్రియ, జిల్లా ప్రధాన కార్యదర్శి పాపకన్ను మధుసూదన్‌రెడ్డి, రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి బత్తిన పట్టాభిరామిరెడ్డి, మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఖాదర్‌బాషా, జిల్లా సంయుక్త సహాయ కార్యదర్శి చిట్టేటి హరికృష్ణ, దండవోలు లక్ష్మీనారాయణరెడ్డి, శ్రీనివాసరాజు, మున్సిపల్ వైస్ చైర్మన్ సేతరాసి బాలయ్య, రామ్‌గోపాల్‌రెడ్డి, బొడ్డు మధుసూదన్‌రెడ్డి, అబ్బిరాజు, మోహన్‌రావు, మాలకొండారెడ్డి, దయాకర్‌రెడ్డి, నరసింహారెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు కలపాటి మధుసూదన్‌రెడ్డి, పోలంరెడ్డి ప్రసాద్‌రెడ్డి, ఏటూరు మురళీమోహన్‌రెడ్డి, బొడ్డు అవినాష్‌రెడ్డి, పిట్టబోయిన వెంటసుబ్బయ్య యాదవ్, శివయ్య యాదవ్, మహిళా విభాగం అధ్యక్షురాలు కాటూరు రామతులసి, కౌన్సిలర్లు కళ్యాణి, వహిద, ఎంఏ నారాయణ, సుబ్బారావు, ఆరి శంకరయ్య, ఆటంబాకం శ్రీనివాసులు, మాలకొండారెడ్డి, తలపల మల్లికార్జున్, శివకుమార్, సుబ్బారెడ్డి, సదారెడ్డి, ములవాయిల వెంకటేశ్వర్లు, రాజారెడ్డి, గూడూరు పట్టణం, చిల్లకూరు, కోట, వాకాడు, చిట్టమూరు మండలాల కన్వీనర్లు బొమ్మిడి శ్రీనివాసులు, యద్దల మధుసూదన్‌రెడ్డి, పలగాటి సంపత్‌కుమార్‌రెడ్డి, నన్నారెడ్డి శ్రీనివాసులురెడ్డి, నేదురుమల్లి హిమకుమార్ రెడ్డి, గూడూరు ఎంపీపీ గురవయ్య, సునీల్‌రెడ్డి మహేంద్రరెడ్డి, మగ్దూమ్, సుభాన్, దువ్వూరు శేషురెడ్డి, ఓడూరు బాలక్రిష్ణారెడ్డి, జనార్దనరెడ్డి, సుబ్బారావు, రమేష్, నాయుడుపేట పట్టణానికి చెందిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి కామిరెడ్డి సత్యనారాయణరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు తంబిరెడ్డి సుబ్రమణ్యంరెడ్డి, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ కామిరెడ్డి రాజారెడ్డి, వేనాటి సుమంత్‌రెడ్డి, నాయుడుపేట పట్టణ, మండల కన్వీనర్లు కలికి మాధవరెడ్డి, ఒట్టూరు కిషోర్ యాదవ్, మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం దీపిక, నాయుడుపేట, పెళ్లకూరు, ఓజిలి ఎంపీపీలు ధనలక్ష్మి, గడ్డం అరుణారెడ్డి, పోలంరెడ్డి శేఖర్‌రెడ్డి, పెళ్లకూరు జెడ్పీటీసీ ప్రిస్కిల్లా, దొరవారిసత్రం, తడ మండలాల కన్వీనర్లు అల్లూరు రాహుల్‌రెడ్డి, ఆర్ముగం, నాయుడుపేట ఏఎంసీ మాజీ చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్‌రెడ్డి, కట్టా భవానీశంకర్‌రెడ్డి, కట్టా కమలాకర్‌రెడ్డి, మద్దాలి సోమశేఖర్‌రెడ్డి, కటకం జయరామయ్య, చదలవాడ కుమార్, దారా రవి, పొలేటి నాగార్జున, ఈదా రత్నశ్రీ, వేణుంబాక మునస్వామి నాయుడు, జెట్టి వేణు యాదవ్, షేక్ షబ్బీర్, పేట చంద్రారెడ్డి, మెస్ భాస్కర్‌రెడ్డి పాల్గొన్నారు.

మోసాలకు పెట్టింది పేరు చంద్రబాబు

ఓజిలి: ప్రజలను మోసం చేయడంలో చంద్రబాబు నాయుడుకు పెట్టింది పేరని మాజీ సర్పంచ్ ఆరణి దిలీప్‌కుమార్‌రెడ్డి ఆరోపించారు. నాయుడుపేటలో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి సంఘీభావం తెలుపుతూ కురుగొండ గ్రామంలోని దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద నిరసన తెలిపారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ మధుసూదన్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యుడు ఖాదర్‌బాషా, ఎంపీటీసీ రఘురామరాజు, సర్పంచ్ ప్రభాకర్‌రాజు, నాయకులు వెంకటసుబ్బరాజు, సురేష్, ప్రసాద్‌రెడ్డి, సుబ్బరాయులు తదితరులు పాల్గొన్నారు.



ఓజిలి : కురుగొండలో నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు

అడుగడుగునా పోలీసుల ఆంక్షలు

వెంకటగిరి(సైదాపురం)/నాయుడుపేట టౌన్ : కూటమి ప్రభుత్వ తీరును నిరసిస్తూ వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో చేపట్టిన వెన్నుపోటు దినం కార్యక్రమానికి పోలీసులు అడుగడుగునా ఆంక్షలు విధించారు. రాపూరులో నిర్వహించిన కార్యక్రమానికి రాపూరు సీఐ సత్యనారాయణ, రాపూరు, చేజర్ల, కండలేరు డ్యామ్, సైదాపురం, ఏఎస్‌పేట ఎస్‌ఐలు, పెద్ద సంఖ్యలో పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశారు. ర్యాలీ జరిగే ప్రధాన ప్రాంతాల్లో బారికేడ్లను ఏర్పాటు చేశారు. డ్రోన్ కెమెరాలతో నిఘా పెట్టారు. తహసీల్దార్ కార్యాలయం వద్ద అధికారులకు వినతి పత్రం అందించేందుకు కూడా అనుమతి ఇవ్వకుండా అడ్డుకున్నారు. అదేవిధంగా నాయుడుపేటలో సీఐలు, ఎస్‌ఐలు, పోలీసులతో బందోబస్తు నిర్వహించారు. కార్యకర్తలను అడ్డుకునేందుకు ప్రయత్నించారు. వారితో మాజీ ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య మాట్లాడారు.



రాపూరు మండల పరిషత్ కార్యాలయం గేట్లు మూసివేసిన పోలీసులు



నాయుడుపేటలో మోహరించిన పోలీసులు

సూపర్ సిక్స్ పేరుతో మోసం

సూపర్ సిక్స్ పథకాలతో పాటు 143 ఇతర హామీలు ఇచ్చి ప్రజలను దారుణంగా మోసం చేశారని పేర్కొన్నారు. ఇంట్లో ఎంతమంది వుంటే అందరికీ తల్లికి వందనం పేరుతో రూ.15 వేల చొప్పున ఇస్తామని చెప్పి ఒక్క పైసా కూడా ఇవ్వకుండా పంగనామం పెట్టారని దుయ్యబట్టారు. ఆడబిడ్డ నిధి కింద మహిళలకు రూ.1500ల చొప్పున ఇస్తానని చెప్పి మోసం చేశారని ఆరోపించారు. నిరుద్యోగ భృతి, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ఊసే లేదన్నారు. రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించలేదని, అన్నదాన సుఖీభవ పేరుతో ప్రతి రైతుకూ రూ.20 వేలు ఇస్తామన్న హామీ ఏమైందని విమర్శించారు. ఇంటింటికీ రేషన్ పంపిణీని రద్దు చేసి పేదలను ఇబ్బందులకు గురిచేస్తోందని వివరించారు.



నాయుడుపేట అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన తెలుపుతున్న వైఎస్సార్ సీపీ నేతలు, కార్యకర్తలు



నాయుడుపేటలో అధికారులకు వినతి పత్రం అందజేస్తున్న కిలివేటి సంజీవయ్య, తదితరులు



నాయుడుపేటలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు



గూడూరులో నిరసన తెలియజేస్తున్న ఎమ్మెల్సీ మేరిగ మురళీధర్, వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు


క్రీడాకారులను ప్రోత్సహించాలి



విజేతలతో అతిథులు

చిల్లకూరు : క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని డాక్టర్ లక్ష్మీ పీఎంరావ్ కోరారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో బుధవారం సీనియర్ హాకీ క్రీడాకారుడు మిథామి గోపాల్ జయంతిని పురస్కరించుకుని తిరుపతి, నెల్లూరు జిల్లాల్లోని హాకీ జట్లకు మ్యాచ్‌లు నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ గూడూరు పట్టణం క్రీడలకు పుట్టినిల్లులాంటిదన్నారు. ఇక్కడ ఆడిన ఎంతో మంది నేడు ఉన్నత స్థాయి క్రీడాకారులుగా గుర్తింపు పొంది ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడ్డారని వివరించారు. క్రీడాకారుల్లోని ప్రతిభను వెలికితీసి వారిని ప్రోత్సహించేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు. అనంతరం మొదటి స్థానంలో నిలిచిన తిరుపతి జట్టు, రెండు, మూడో స్థానాల్లో నిలిచిన గూడూరు ఏ, బీ జట్లను అభినందించి షీల్డులు అందజేశారు. క్రీడాకారులు పి.ఉదయ్ భాస్కర్(బాబు), చంద్రనీల్, కోచ్ ఆకాష్‌దీపక్, సీనియర్ హాకీ క్రీడాకారులు పాల్గొన్నారు.

రీవెరిఫికేషన్‌లో విద్యార్థినికి 584 మార్కులు



రీ వెరిఫికేషన్ తర్వాత వచ్చిన మార్కుల జాబితా

చిట్టమూరు: పదో తరగతి ఫలితాల్లో ఎస్ఎస్‌ఈ బోర్డు అధికారుల తీరుతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. చిట్టమూరుకు చెందిన పదో తరగతి విద్యార్థిని డి.నిహారిక మార్చిలో పదో తరగతి పరీక్షలు రాసింది. ఫలితాల్లో 576 మార్కులు వచ్చాయి. చదువులో ప్రతిభ చూపే నిహారికకు తక్కువ మార్కులు రావడంతో తల్లిదండ్రులు రీ వెరిఫికేషన్‌కు దరఖాస్తు చేశారు. దీంతో ఇంగ్లీషు, హిందీ సబ్జెక్టుల్లో మరో 7 మార్కులు వచ్చాయి. ఇంగ్లీషులో 37వ ప్రశ్నకు రాసిన జవాబు సరైనదే అయినప్పటికీ దాన్ని దిద్దిన వారు తప్పుగా నిర్ధారించి మార్కులు వేయలేదు. మళ్లీ రీ అప్పీలుకు వెళ్లగా మరో 8 మార్కులు కలిశాయి. దీంతో మొత్తం 584 మార్కులతో నిహారిక మండల టాపర్‌గా నిలిచినట్లు ఎంఈవో బీవీ కృష్ణయ్య తెలిపారు.

నాణ్యమైన భోజనం పెట్టాలి

పెళ్లకూరు : విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టాలని ఎంఈవో మించల శంకరయ్య ఆదేశించారు. స్థానిక ఉన్నత బుధవారం మధ్యాహ్న భోజన నిర్వాహకులకు శిక్షణ ఇచ్చారు. ఆయన మాట్లాడుతూ పీఎం పోషణ్ మధ్యాహ్న భోజనంలో న్యూట్రిషన్ ఫుడ్ తయారు చేసే విధానం, తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. కార్యక్రమంలో డీఆర్పీ రోజా, నిర్వాహకులు పాల్గొన్నారు.

యాజమాన్య పద్ధతులతో నిమ్మలో అధిక దిగుబడి

సైదాపురం: నిమ్మలో యాజమాన్య పద్ధతులను పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని కేవీకే పెరియవరం శాస్త్రవేత్త డాక్టర్ డి.తిరుపాల్ తెలిపారు. మండలంలోని కొమ్మిపాడు గ్రామంలో బుధవారం వికసిత్ సంకల్ప అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. నిమ్మ తోటల్లో తీసుకోవాల్సిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. పొదలకూరు ఉద్యాన శాఖాధికారి ఆనంద్ మాట్లాడుతూ ఉద్యాన శాఖ ద్వారా ప్రభుత్వం అందించే రాయితీ పథకాలను రైతులకు వివరించారు. ప్రస్తుతం తేలికపాటి వర్షాలు కురుస్తున్నందున పండ్ల ఈగ విజృంభిస్తోందని, దాని నిర్మూలనకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో శాస్త్రవేత్తలు షేక్ హసీనాభాను, సిబ్బంది మదన్, స్వప్న, బాలరాజారావు తదితరులు పాల్గొన్నారు.

గృహ నిర్మాణ పనులు వేగవంతం

సైదాపురం: గృహ నిర్మాణ పనులను వేగవంతం చేయాలని ఎంపీడీవో పురుషోత్తం శివకుమార్ ఆదేశించారు. ఆయన బుధవారం మండల అధికారుల తో సమీక్షించారు. ఆయన మాట్లాడుతూ లబ్ధిదారులతో మాట్లాడి ఇళ్ల నిర్మాణ పనులు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగులో వున్న బిల్లుల చెల్లిస్తామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వ సహకారంలో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న 2.0 పథకానికి అర్హులు దరఖాస్తు చేసుకునేలా చూడాలన్నారు.

మృతదేహం అప్పగింత

పెళ్లకూరు: మండలంలోని దిరసనమాల గ్రామానికి చెందిన దొడ్డగ శ్రీనివాసులు(53) మృతదేహాన్ని బుధవారం పోస్టుమార్టం అనంతరం బంధువులకు అప్పగించారు. శ్రీనివాసులు మంగళవారం ఆవుదూడ కోసం చెరువులోకి దిగి నీట మునిగి గల్లంతైన విషయం తెలిసిందే. అతని మృతదేహం బుధవారం నీటిపై తేలడంతో ఎస్‌ఐ నాగరాజు, వీఆర్వో రమేష్ ఆధ్వర్యంలో వెలికితీసి నాయుడుపేట ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం నిర్వహించారు. అనంతరం బంధువులకు అప్పగించారు. కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.


కుక్కల దాడిలో దుప్పి మృతి

కోట: మండలంలోని కొత్తపాళెం వద్ద బుధవారం కుక్కలు దాడి చేయడంతో చుక్కల దుప్పి మృతి చెందింది. దుప్పి దాహార్తి తీర్చుకునేందుకు జనావాసాల్లోకి వచ్చింది. దాన్ని చూసిన కుక్కలు వెంబడించి దాడి చేసి గాయపరిచాయి. స్థానికులు దాన్ని రక్షించారు. కాసేపటికే దుప్పి మృతి చెందడంతో ఫారెస్ట్ అధికారులకు సమాచారం అందించారు.

మత్తు.. చిత్తు



టవర్ క్లాక్, సబ్ కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే దారిలో పడిపోయిన మందుబాబులు



అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో మందు బాబు చిందులు

చిల్లకూరు: కూటమి నేతలు విచ్చలవిడిగా బెల్టు షాపులు నడుపుతూ తక్కువ ధరకు నాసిరకం మద్యాన్ని విక్రయిస్తున్నారు. దాన్ని సేవించిన వారు మత్తులో ఎక్కడపడితే అక్కడ పడిపోతున్నారు. గూడూరు పట్టణంలోని అల్లూరు ఆదిశేషారెడ్డి ప్రభుత్వ స్టేడియంలో బుధవారం నిప్పులు కక్కుతున్న ఎండను సైతం లెక్కచేయకుండా మందుబాబులు మత్తులో చిందులు వేశారు. టవర్ క్లాక్, సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వెళ్లే దారిలో రోడ్డుపై పడిపోయారు.